**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.06-09-2018.**

# <u>స్టూడెంట్ పోలీస్ క్యాడెట్ విద్యార్థులకు అవగాహనా తరగతులు</u>

నేటి యువతే భవిష్యత్ దిశా నిర్దేశకులు అనే నినాదాన్ని పరిగణలోకి తీసుకుని విద్యార్ధులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు, విద్యార్ధి దశ నుండి నైతిక విలువలు పెంపొందించి, సమాజంపై అవగాహన కల్పిండమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠ శాలల విద్యార్థులను కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగస్వాములను చేస్తూ విజయవాడ పోలీస్ శాఖ ఎస్పీసీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.

కేంద్ర మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్పీసీ (స్టూడెంట్ పోలీస్ క్యాడెట్)ను కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా విజయవాడ నగరంలో ది.21.08.2018న లాంచనంగా ప్రారంభించడంతో పాటు కమీషనరేట్ పరిధిలో 10 పాఠశాల నుండి విద్యార్థులను ఎస్పీసీ లుగా ఎంపిక చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.06.09.2018న 300 మంది ఎస్పీసీ విద్యార్థులకు శిక్షణ పొందిన వాలంటీర్లు నేర నియంత్రణకు సంబంధించిన వివిధ అంశాల గురించి అవగాహన కలిగించడం జరిగింది. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో సమాజంలో జరుగుతున్న వివిధ రకాల నేరాలు, క్రొత్త కోణంలో జరుగుతన్న నేరాలు, నేరాలను నియంత్రించడంలో పోలీసుల పాత్ర, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, నేర స్థాయిని తగ్గించడంలో ప్రజల మధ్య భాగస్వామ్యం, సామాజిక పోలీసింగ్ తదితర అంశాల గురించి విద్యార్థులకు అవగాహన కలిగించడం జరిగింది.

ఎస్పీసీ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఉత్తమ విలువలు, ఉన్నత ప్రమాణాలతో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని దేశానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా ఉపయోగపడేందుకు ఆస్కారం ఏర్పడటంతో పాటు సామాజిక మార్పు వస్తుంది. అలాగే పాఠశాల దశ నుంచే క్రమశిక్షణ, భద్రత, సహనం, సానుభూతి, పెద్దల పట్ల గౌరవం, నీతి న్యాయం, సహనం, సామాజిక దృక్పథం, ట్రాఫిక్‌పై అవగాహన వంటి లక్షణాలు వారిలో పెంపొందుతాయి.

---xx---